129) మలహరి

ప॥ కోరి మాభుజముల డాగులు మోచుకున్నారము। ధారుణిలోపల మమ్ము దయజూచుగాక॥

చ॥ సతతము హరిచేతిశంఖచక్రములే। గతియై మాపాలనుండి కాచుకాక।
అతిరయమైనట్టి అచ్యుతుని ఆయుధాలే। హితవుగ మమ్ము నిట్టె యేలుగాక॥

చ॥ కమలాపతిచేతులగదాపద్మములు। మమకారముతో మము మన్నించుగాక।
సమరవిజయమైన శార్ఙ్గాదిశరనులు। తమితోడ మాకు దాపుదండై వుండుగాక॥

చ॥ ముంచి శ్రీవేంకటేశుడు మొలగట్టినకఠారు। అంచెల మాకెల్ల రక్షై అమరుగాక।
అంచ నీతని కైదువులమరినహస్తములు। పంచల మాకిట్టే వజ్రపంజరా లవుగాక॥